COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 30 జూన్, 2023.

## సాహితీ ఫార్మా ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలి
## మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలి

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని సాహితీ ఫార్మాలో పేలుడు సంభవించి ఇద్దరు కార్మికులు మృతి చెందడం పట్ల సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నది. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని, మృతుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నది. పరిశ్రమలు, పని ప్రదేశాల్లో ప్రమాదాలు నియంత్రించేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది.

అచ్యుతాపురం, పరవాడ సెజ్‌ల్లో తరుచూ ఫార్మా కంపెనీల్లో ప్రమాదాలు జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం వాటిని నివారించే చర్యలు చేపట్టకపోవడం అన్యాయం. ప్రభుత్వ అధికారులు, లేబర్ డిపార్ట్‌మెంట్ యాజమాన్యాల తరపున తప్ప కార్మికుల పక్షం వహించడం లేదు. కార్మికులను నిర్లక్ష్యం చేస్తూ కార్మిక చట్టాల అమలును పట్టించుకోకపోవడం గర్హనీయం. రాష్ట్ర ప్రభుత్వం, లేబర్ డిపార్ట్‌మెంట్ కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు జరిగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

(వి.శ్రీనివాసరావు)
రాష్ట్ర కార్యదర్శి